బ్రిటన్ కన్‌పెక్ట్ ఇటా ప్రదర్శనంలో ప్రదర్శితమైన ఒక నూతనరకపు బ్రోచు. దీనిని ప్లాటినంతోనూ, ఎరుపు, పసుపుపచ్చ బంగారంతోనూ తయారుచేశారు. తోక ఊకలమీద రత్నాలు వజ్రాలు తాపడం చేశారు.

అవి, ఇవి, అన్నీ

తలక్రిందులు ప్రపంచం

ఆలంయుగం రావడంతో తలక్రిందులైనట్లు కనిపిస్తోందని న్యూయార్కు వాణిజ్యపత్రిక ఒకటి వ్రాసింది.

యుద్ధానంతరం ప్రపంచంలో కల్లా ఎక్కువగా ఆదాయపన్ను వసూలు చేసే దేశాలు మ్యూజియాలని ఆపన్ను నెత్తిచుకుంటోంది. వస్త్రాల ఎగుమతితో ప్రపంచ వాణిజ్యమంతా ఆక్రమించుకున్న ఇంగ్లాండు ఇప్పుడు అమెరికా నుంచి గుడ్డలు దిగుమతి చేసుకుంటోంది. ఏ పరిశ్రమా ఎరగని భారతదేశం ఈనాడు కేవలం ప్లాస్టిక్ పరిశ్రమను గుర్తించుకునేంతగా దిగుమతి నుంచి కాలు విడిచింది. ప్రపంచం కంతకూ ఇనుము ఎగుమతిచేస్తూవచ్చిన అమెరికా ఈనాడు ఇనుముకోసం అన్నిదేశాలనూ ప్రార్థిస్తోంది.

అన్నిటికంటే విచిత్రమైన విషయం మరొకటుంది. మధ్యప్రాచ్యంలో మూడు గనులు బర్మా కాజెయ్యకుండా అడ్డుకోవాలని ఏడేండ్లుగా మహాయుద్ధం చేసి ప్రపంచానికంతకూ అరిష్టం తెచ్చిపెట్టాయో ఆ దేశాలే ఇప్పుడు జన్మదినీ సంపత్తిరానికి 20 లక్షల టన్నుల చొప్పున అరేబియానూనె ఇవ్వాలని చూస్తున్నాయి. ఇవన్నీ చూస్తే ప్రపంచం తలక్రిందులైనట్లు కనిపించడంలేదూ?

మందంటే మందా?

పెన్సిలిన్ వస్తువందంటేనే లోకానికి ఆశ్చర్యంగా ఉన్నది. ఇప్పుడు దాన్ని మించిన మరోమందు కనిపెట్టామని బ్రిటిష్ వైద్య పరిశోధక సంఘంవారు ప్రకటిస్తున్నారు.

ఈ కొత్తమందుపేరు "బాల్". ఆర్థెనిక్ ఆధారిత మహౌషధం. ఆ విషం తింటే బ్రతకడమనేది ఉండదు. అట్లాంటి విషం తిన్న 44 మందికి ఈమందు ఇస్తే 30 మంది బ్రతికారట.

వంటఇంటిలో ఏటంశక్తి వినియోగం

పాశ్చాత్యదేశాలలో, ఇంతవరకు విద్యుచ్ఛక్తి సహాయంతో వేడిచేయడమే జరుగుతోంది. కాని కొద్ది సంవత్సరాల కాలంలో, ఆటమిక్ శక్తి సహాయంతో మనం వంటగదిలో వంటలు తయారు చేసుకొనే పరిస్థితి వస్తుందని డెయిలీ గ్రాఫిక్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఫ్రాన్సు రియాక్టరు ఇంజనీర్ కృషిచేసి ఇలాంటి ఆటమిక్ శక్తి సంజనితమైన ఉష్ణాన్ని తయారు చేయగలరు.

ఆటమిక్ ఉష్ణాన్ని ఎలా తయారు చేసేది శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. ఈ పదవసంవత్సరాంతంలోగా స్పష్టమైన ఫలితాలు చేతికి గలవని వీరు ఆశిస్తున్నారు. రెండు పదవసంవత్సరాలలోగా ఫ్యాక్టరీలకు, ఏ పదవసంవత్సరాలకు ప్రతియింటికీ, ఆటమిక్ ఉష్ణాన్ని తయారుచేయగల సాధనాలు సర్వజనతాయలు.

మంచుయుగం నాటి మనిషి

[illegible] ఇంగ్లండు [illegible] ఒక మనిషి [illegible] యిటీల [illegible] [illegible] వారున్నా [illegible] [illegible] [illegible]